అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన ఖఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వై.గణేష్ కుమార్ హెచ్చరించారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ప్రజాశక్తితో ఆయన మాట్లాడారు. షష్టి సందర్భంగా, అలాగే ఈ నెల 29న గండేపల్లి మండలంలో మురారి గ్రామంలో జరిగే తీర్థం సందర్భంగా కోడిపందాలు, ఇతర అసాంఘిక కార్యక్రమాలను నిర్వహించరాదని, అటువంటివి తమ దృష్టికి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు అసాంఘిక కార్యకలాపాల సమాచారాన్ని స్థానిక పోలీస్ స్టేషన్‌కు ఇవ్వాలని సూచించారు. ఆయా గ్రామ సచివాలయ మహిళా పోలీసులు, సచివాలయ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

పెట్టుబడి బారెడు..పరిహారం మూరెడు...

- తుపానుతో నిండా మునిగిన అన్నదాత
- నష్టం అంచనాలు పూర్తి చేసిన అధికారులు
- ప్రభుత్వం ఇచ్చేది చాలదంటున్న బాధిత రైతులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

అన్నదాతల కష్టాలకు అంతు లేకుండా పోతుంది. ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు దెబ్బ మీద దెబ్బ తీస్తుంటే మరోవైపు ప్రభుత్వ విధానాలు వలన అన్నదాతలకు నష్టాలు రెట్టింపు అవుతున్నాయి. ఇటీవల వచ్చిన తుపాను వేలాది ఎకరాల్లో పంటలను ముంచెత్తి రైతులకు కన్నీటిని మిగిల్చింది. తేరుకోలేని విధంగా పెట్టుబడులు కూడా రాని పరిస్థితుల్లో కర్షకులు కొట్టుమిట్టాడుతున్నారు. ఈ నేపథ్యంలో వారిని ఆదుకోవాల్సిన ప్రభుత్వం కంటి తుడుపు చర్యలకే పరిమితం అవుతుంది.

కాకినాడ జిల్లాలో ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో సుమారు 40 వేల ఎకరాల్లో రైతులు వరిని పండించలేకపోయారు. ఎకరా రూ. 35 నుంచి 40 వరకు పెట్టుబడి పెట్టి అనేక కష్టనష్టాలు నడుమ సాగు చేపడితే చివరిలో మిచౌంగ్ తుపాను వచ్చి ముంచెత్తింది. 2.04 లక్షల ఎకరాల్లో ఈ ఏడాది ఖరీఫ్‌లో వరిని సాగు చేయగా అన్ని మండలాల్లో దాదాపు 42 వేల ఎకరాల్లో వరి ఇతర పంటలకు భారీ నష్టం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. అలాగే 117 గ్రామాల్లో సుమారు 2,400 ఎకరాల్లో ఉద్యాన, కూరగాయల పంటలకు నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో జిల్లాలో దెబ్బతిన్న పంట నష్ట అంచనాలను ఈనెల 11 నుంచి 18 వరకూ లెక్కించారు. నష్టం అంచనాల జాబితాను సామాజిక తనిఖీల కోసం 18-22 తేదీల్లో రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించనున్నారు. ఏమైనా అభ్యంతరాలు, ఫిర్యాదులుంటే వాటిని పరిష్కరించిన అనంతరం తుది జాబితాను 26వ తేదీన కలెక్టర్ ద్వారా పెట్టుబడి రాయితీకి ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదిస్తారు. పంట నష్టం లెక్కింపునకు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో బందాలను వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులతో ఏర్పాటు చేసి అంచనా వేశామని అధికారులు తెలిపారు. గ్రామ స్థాయి టీమ్‌లో వీఆర్ఓ, వీఏఏ, వీహెచ్ఏ, ఏఈఓ, ఎంపిఈఓలు, తహశీల్దార్లు, ఎంఏఓ, డివిజన్ స్థాయి బందంలో వ్యవసాయ సహాయ సంచాలకులు, సంబంధిత ఆర్‌డిఓలు ఉన్నారు.

మిచౌంగ్ తుపానుకు సామర్లకోటలో నేలకొరిగిన వరిపంట(ఫైల్)

అరకొర పరిహారం తగదు

5 ఎకరాలు కౌలుకు సాగు చేయగా తుపానుకి మొత్తం పంట అంతా తుడుచుపెట్టుకుని పోయింది. అధికారులు వచ్చి నష్టం లెక్కింపు చేశారు. పెట్టుబడి ఎకరాకు రూ.35 వేలుపైనే అయింది. కానీ ఎకరాకు రూ.7 వేలు మించడం లేదు. ఇది ఏ మాత్రం సరిపోదు. కావునా ప్రభుత్వం పునరాలోచించి పరిహారం పెంచాలి.

-గైపూరి శ్రీను, కౌలు రైతు, పెద్దిపాలెం, ప్రత్తిపాడు మండలం

పరిహారం అరకొర

తుపాను ప్రభావంతో 33 శాతం మించి పంటకు నష్టం జరిగితేనే రైతులకు పరిహారం దక్కుతుందని ప్రభుత్వం నిబంధన పెట్టింది. దాంతో వేల మంది రైతులకు ప్రభుత్వం ఇచ్చే పరిహారం అందే పరిస్థితి కనిపించడం లేదు. నిబంధన ప్రకారం ఇచ్చే పరిహారం కూడా అరకొరగానే ఉండడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హెక్టారు (2.47 ఎకరాలు) వరి, పత్తి పంటలకు రూ.17 వేలు అంటే ఎకరాకు రూ.6883 మాత్రమే ఇస్తుంది. మినుములకు హెక్టారుకు రూ.12,500, పెసలు, పొగకుకి రూ.10 వేలు చొప్పున పరిహారం అందజేస్తోంది. వాస్తవానికి బలీయమైన సమాగ్రమైన రైతులకు ... వస్తేనే పెట్టుబడి సొమ్ములు దక్కే అవకాశం ఉంటుంది. తుపాను వల్ల నిండా మునిగిన రైతన్నలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఎప్పటి లాగే అరకొర పరిహారం ఇచ్చి చేతులు దులుపుకుంటుందని రైతు సంఘాల ప్రతినిధులు విమర్శిస్తున్నారు. ఎకరాకు కనీసంగానైనా రూ.15 వేలు పరిహారం ఇవ్వాలని, 33 శాతం కంటే ఎక్కువ నష్టం జరిగితేనే పరిహారం అనే నిబంధనను కూడా సడలించాలని రైతులు కోరుతున్నారు.

అంగన్‌వాడీలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు

ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

-అంగన్‌వాడీల ధర్నాలో ఎంఎల్‌సి ఐవి

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి, పెద్దాపురం

అంగన్‌వాడీల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు అన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పెద్దాపురం డివిజన్ పరిధిలోని అంగన్‌వాడీలు సోమవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దడాల పద్మ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐవి మాట్లాడుతూ తెలంగాణ కంటే అదనంగా వేతనాలు పెంచుతామని జగన్ ఇచ్చిన హామీ ఆర్థిక అంశం అయినప్పుడు, ప్రభుత్వ ఉన్నత అధికారులు ఆర్థిక డిమాండ్లు తప్ప అన్ని పరిష్కరించామనడంలో అర్థం లేదని అన్నారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని మండిపడ్డారు. పాదయాత్రలో జగన్ ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతుంటే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయమన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా కోశాధికారి మలకా రమణ, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుబండి చంద్రవతి మాట్లాడుతూ అంగన్‌వాడీల సమ్మె ప్రారంభమై 7 రోజులు గడుస్తున్నా ప్రభుత్వ వైఖరిలో మార్పురాలేదన్నారు. అధిక ధరలతో సతమతమవుతున్న అంగన్‌వాడీలు కనీస వేతనాలు చెల్లించమంటే జగన్ ప్రభుత్వం నిరాకరిస్తుందన్నారు. సిపిఎం జిల్లా కన్వీనర్ మోర్త రాజశేఖర్ మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. స్కీమ్ వర్కర్ల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య ధోరణి సరైంది కాదన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జాయింట్ కలెక్టర్ ఇళక్కియాకు అందించారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వరద రాజ సాంబి, సరాల శివ, కృష్ణమోహన్, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తి రాజు, జిఐహెచ్ మెన్ వర్కర్స్ యూనియన్ నాయకులు కృష్ణ, ఎపి ఉపా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, యు.కొత్తపల్లి మండల సిఐటియు కన్వీనర్ సత్యనారాయణ, కర్ణ నాగేశ్వరరావు మద్దతుగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి రమణమ్మ, ప్రాజెక్ట్ నాయకులు జ్యోతి, ధనలక్ష్మి, నీరజ, తులసి, అమరావతి, వీరవేణి, వీరమణి, తదితరులు పాల్గొన్నారు. పెద్దాపురం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల ధర్నాలో ఎం ఎల్‌సి ఐవి పాల్గొని మాట్లాడారు. డ్వాక్రా ఆర్‌పి యూనియన్ నాయకులు జయలక్ష్మి, భవా నీలు సంఘ సభ్యులతో వచ్చి అంగన్‌వాడీలకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి కళాకారులు గీతా లను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఏ యూనియన్ నాయకులు దాడి బేబీ, అమల, నాగమణి, జగ్గంపేట ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు సుజాత, రత్నం, శంఖవరం ప్రాజెక్టు, ప్రత్తిపాడు ప్రాజెక్టు యూనియన్ నాయకులు పాల్గొన్నారు. పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ధర్నాకు సంఘీభావం తెలిపారు

ఇవిఎంల భద్రతకు పటిష్ట చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ

ఇవిఎంల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. కలెక్టరేట్ వద్ద ఉన్న ఇవిఎం, వివిప్యాట్ గోదామును కలెక్టర్ రెవెన్యూ, ఎన్నికలు, అగ్నిమాపక శాఖల అధికారులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో కలిసి సోమవారం తనిఖీ చేశారు. ఇవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ప్రతి నెల ఇవిఎం, వివిప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు గదుల సాయిబాబు (టిడిపి), రావూరి వెంకటేశ్వరరావు (వైసిపి), సబ్బారపు అప్పారావు (బిఎస్‌పి) సిహెచ్ రమేష్ బాబు(బిజెపి) టివిఆర్ సాచి (ఆప్) పాల్గొన్నారు.

రథం సెంటర్లో భయపెడుతున్న కల్వర్టు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే సామర్లకోట స్టేషన్ సెంటర్ రథం షెడ్డు వద్దగల మేజర్ డ్రైన్ కల్వర్టు ప్రమాదభరితంగా మారి ప్రజలను వాహనదారులను కలవరపెడుతుంది. కల్వర్టుకు రెండు వైపులా ఉన్న స్లాబ్‌ను మున్సిపల్ అధికారులు ముక్కలుగా పగులగొట్టి వదిలిపెట్టారు. ఇది జరిగి మూడు రోజులు గడుస్తున్నా, అలాగే వదిలిపెట్టడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. కల్వర్టు శ్లాబ్ పగులగొట్టి దానివద్ద ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితిపై అధికారులు తక్షణం స్పందించి కల్వర్టు నిర్మాణ పనులు పూర్తి చేయాలని, అప్పటి వరకు రక్షణా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

శిథిలమైన కల్వర్టు దుస్థితి

సమావేశంలో మాట్లాడుతున్న యేసురాజు

పేదల ఆర్థికాభివృద్ధి జగన్‌తోనే సాధ్యం

ప్రజాశక్తి - కాజులూరు

పేదల ఆర్థికాభివృద్ధి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని మండల వైసిపి అధ్యక్షులు గుబ్బల యేసు రాజు అన్నారు. సోమవారం మండలంలోని శీల గ్రామంలో సర్పంచ్ కోమలి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైసిపి అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో పేదల ఆర్థికవృద్ధికి అనేక సంక్షేమ పథకాల ప్రవేశపెట్టి వారి మన్ననలు పొందిందన్నారు. విద్యార్థులకు, మహిళలకు, రైతులకు అనేక పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థలను తీసుకొచ్చి పాలనను గ్రామాల్లోకి తీసుకొచ్చిందని తెలిపారు. ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు కావాలంటే రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం ప్రజలు ఆలోచించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు వనుము వెంకట సుబ్బా రావు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు గుత్తుల బుల్లిరాజు, కాజులూరు ఉప సర్పంచ్ దండంగి చిన్నారావు, ఒంటితాడి సర్పంచ్ నెల్లి బ్రహ్మాజీ, స్థానిక నాయకులు మాత మురళి, రామారెడ్డి, దొమ్మేటి కొండ పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో వైసిపికి ఓటమి తప్పదు

ప్రజాశక్తి - కాకినాడ

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గిడుగు

రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో వైక్తీసిపికి ఓటమి తప్పదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఏర్పడి 138 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యుల నుంచి విరాళాల సేకరణలను నిర్వహిస్తున్నామని, ఈ విరాళానికి 138 రూపాయల నుంచి ఎంతైనా ఇవ్వవచ్చునని తెలిపారు. సేవాదళ్ ఏర్పడి వందేళ్లు అయిన సందర్భంగా ఈనెల 29న కాకినాడలోని సూర్యకళ మందిరంలో సభను నిర్వహిస్తున్నామని, ఈ సభలో రాష్ట్రానికి చెందిన నాయకులతోపాటు మాజీ ఎంఎల్ఎలు, మాజీ మంత్రులు పాల్గొంటారని తెలిపారు. వందేళ్ల క్రితమే దళితులకు ఆలయ ప్రవేశం, ముస్లిం మైనార్టీలకు సంక్షేమానికి పార్టీ భారీ స్థాయిలో వారి అభివృద్ధి కోసం పని చేసిందన్నారు. వచ్చే జనవరి 5 నుంచి 10వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి కాంగ్రెస్ వెళుందన్నారు. జనవరి 20వ తేదీ నుంచి ప్రజాక్షేత్రంలో వెళ్లి ఇందిరమ్మ రాజ్యం- ఇంటింటి సౌభాగ్యమ్యం అనే కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే విభజన హామీలు నెరువేరుతాయని అన్నారు. 2024లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలీయమైన శక్తిగా తయారవుతుందని అధికారంలో ఉన్న వైసిపికి ఓటమి తప్పదన్నారు. రాష్ట్రంలో తొలిసారిగా ఎంఎల్ఎల నియోజకవర్గాలను మార్పు చేస్తున్నారని, జగన్‌ను మార్పు కోసం రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అంగన్వాడీలు సమస్యలు న్యాయమైననేనని వారి పోరాటానికి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. చేతగాని పాలన వల్ల రాష్ట్రాన్ని సిఎం జగన్ 10 లక్షల కోట్లు అప్పుల్లోకి ముంచేశాడని ఆరోపించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుకోటి పాండురంగారావు, కోనసీమ జిల్లా అధ్యక్షుడు కామన ప్రభాకర రావు, నాయకులు ఆకుల వెంకటరమణ, మట్ట ప్రసాదు, మల్లిపూడి రాంబాబు, తుమ్మల దొరబాబు, ఆకుల లలిత, దాట్ల గాంధీ రాజు, ఉమ్మిడి వెంకట్రావు, మరోతు శివ గణేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కాకినాడకు చెందిన ముస్లిం కుటుంబాల చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలు

ప్రజాశక్తి - పిఠాపురం

విద్యార్థులకు బహుమతులను అందిస్తున్న నిర్వాహకులు

పట్టణంలోని స్థానిక బాదం మాధవరావు బాలికొన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో 19 పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థినీ, విద్యార్థుల మేథాశక్తితో తయారు చేసిన అనేక ప్రాజెక్టులు పలువురిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎంఇఒ ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే సైన్స్ ఫేర్ వంటివి పిల్లల్లో ఉన్న సృజనాత్మకత శక్తి వెలికితీయడానికి ఉపయోగ పడుతున్నాయన్నారు. ఇటువంటి ప్రదర్శనలో పాల్గొంటే పోటీతత్వం పెరిగి గెలవాలని దృఢ సంకల్పం ఏర్పడుతుందన్నారు. ఈ సైన్స్ ప్రదర్శనలో టీచర్స్ విభాగంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకులం పాఠశాలకు చెందిన ఉపాధ్యాయిని బిహెచ్ ఉమా జ్యోతి, విరవ జడ్పీహెచ్ చెందిన రమణమారి, ఓబిఎస్ మున్సిపల్ హైస్కూల్‌కు పివి రమణ కుమారిలు మొదటి, ద్వితీయ, తతీయ స్థానాల్లో నిలిచారు. అలాగే వ్యక్తిగత విభాగంలో జడ్‌పి హెచ్ మల్లంకు చెందిన దుర్గా సతీష్, ఎస్‌సిబిఆర్ జిహెచ్ఎస్ స్కూల్ వి.విజియేశ్వరి, జడ్‌పిహెచ్ఎస్ చిత్రాడకు చెందిన ఎవిడి.రామ తులసి, గ్రూప్ విభాగంలో టి.నవీన, బి.వర్షిని, డి.రోజా, తేజు, అమృతలకు బహుమతులు ఎంఇఒ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జి.శ్యాంబాబు, ఎం.లీలాదేవి, ఆర్.జానకి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ఆదిత్యలో 2023 గ్రాండ్ ఫినాలే

ప్రజాశక్తి - గండేపల్లి

భారతదేశం అంతటా స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2023 గ్రాండ్ ఫినాలేకు ప్రతిష్ఠాకరమైన 47 నోడల్ కేంద్రాల్లో ఒకటిగా ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలకు స్థానం దక్కడం గర్వంగా ఉందని ఆదిత్యా విద్యాసంస్థలు వైస్ ఛైర్మన్. డాక్టర్ ఎన్.సతీష్ రెడ్డి తెలిపారు. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ, ఎఐసిటిఇ నిర్వహించిన ఈ దేశవ్యాప్త ఈవెంట్, వినూత్న సాంకేతిక పరిష్కారాల ద్వారా వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి దేశవ్యాప్తంగా ఉన్న వినూత్నమైన ఆలోచనలు కలిగిన యువ ఇంజనీర్లు విజ్ఞాదాయక ఆలోచనలకు,ఆవిష్కరణలకు వేదికగా నిలిచేందుకు ఆదిత్య సిద్ధంగా ఉందన్నారు. ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో జరిగే గ్రాండ్ ఫినాలేలో 27 జట్లు పాల్గొంటాయని, ఒక్కొక్కటి 5 సమస్య ప్రకటనలను పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. సమస్య ప్రకటనల వైవిధ్యం పాల్గొనేవారిని విమర్శనాత్మకంగా ఆలోచించేలా ప్రోత్సహించడం, సమాజంపై ప్రభావాన్ని చూపే సామర్థ్యంతో సృజనాత్మక పరిష్కారాలను కనుగొనడానికి వారి నైపుణ్యాలను వర్తింపజేయడం లక్ష్యంగా కార్యక్రమం మంగళవారం ఉదయం 8 గంటల నుంచి ఆద్యంతం నిర్విరామంగా 36 గంటల పాటు జరగనున్నదని తెలిపారు. ఈ సమావేశంలో ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, డీన్ జెడి.వెంకటేష్, కో.ఆర్డినేటర్ లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఘనంగా షష్టి ఉత్సవం ప్రారంభం

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలోని పలు మండలాల్లో షష్టి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. **కరప** మండలంలోని గొర్రెపూడి, కరప, వేళంగి తదితర గ్రామాల్లో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం నుంచి కరప లోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహం వద్ద షష్టి కార్యక్రమం నిర్వహించినట్లు విగ్రహ ధర్మకర్త చిక్కాల దొరబాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిపూర్ణానంద స్వామి విచ్చేసి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు, పంతం నానాజీ, రామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి శ్రీధర్, జడ్‌పిటిసి యాళ్ల వెంకట సుబ్బారావు, ఎంపిపి పెంకె శ్రీలక్ష్మి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు. **తాళ్లరేవు** సుబ్రహ్మణ్య షష్టి మహోత్సవం ఘనంగా ప్రారంభం అయ్యింది. స్థానిక శివాలయ ప్రాంగణంలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని వేలాది మంది భక్తులు దర్శించి ప్రసాదాలు స్వీకరించారు. అర్చకులు కొండవీటి శివరామకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. **సామర్లకోట రూరల్** కుమార రామ భీమేశ్వర ఆలయంలో సుబ్రహ్మణ్య షష్టి పూజలు సోమవారం శాస్త్రోక్తంగా జరిగాయి. ఆలయ ఇన్‌ఛార్జ్ అధికారి వెంకట సూర్యనారాయణ పర్యవేక్షణలో ఈ షష్టి ఉత్సవం జరిగింది. భక్తులకు ఆలయ అధికారులు ప్రత్యేక ప్రసాదాలను, అన్నదానం చేశారు.

సామర్లకోటలో పూజలు చేస్తున్న పురోహితులు

కార్టూ'నిజం'

సంచార వైద్యం అంటే ఏంటో... అనుకున్నా! వైద్యం కోసం అన్ని చోట్లా తిరగాల్సొస్తుదనుకోలేదు... ఎక్కడా ఏం అందుబాటులో లేవురా!!!

అథ్లెటిక్స్‌లో ఇంజరం సెక్రటరీకి గోల్డ్ మెడల్స్

ప్రజాశక్తి - తాళ్లరేవు

విజేత శివగంగ దుర్గను అభినందిస్తున్న ఎంపిడిఒ అనుపమ, తదితరులు

థాయిలాండ్ లో జరిగిన 2023 వరల్డ్ ఎబిలిటీ స్పోర్ట్స్ గేమ్స్‌లో మండలంలోని ఇంజరం సచివాలయం పంచాయతీ కార్యదర్శి గాలిదేవర శివగంగ దుర్గ అంత ర్జాతీయ అథ్లెటిక్స్ లో రెండు గోల్డ్ మెడల్స్ సాధించింది. డిసెంబర్ ఒకటి నుంచి తొమ్మిదో తేదీ వరకు థాయిలాండ్‌లో పారా ఒలింపిక్ కమిటీ ఆఫ్ థాయిలాండ్ ఆధ్వర్యంలో జరిగిన అథ్లెటిక్స్ విభాగాలైన డిస్కస్ త్రో, జావ్ లిన్‌లో రెండు గోల్డ్ మెడల్స్ సాధించగా, షాట్ పుట్‌లో నాలుగవ స్థానం సాధించింది. ఈ పోటీల్లో 18 దేశాలు పాల్గొనగా భారతదేశంలోని పారాలింపిక్ కమిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శివ గంగదుర్గా పాల్గొంది. ఈ సందర్భంగా థాయిలాండ్ నుంచి తాళ్ళరేవు విచ్చేసిన శివ గంగ దుర్గకు తాళ్లరేవు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఘన స్వాగతం పలికారు. ఎంపిడిఒ ఎం.అనుపమ, ఇఒపిఆర్‌డి మల్లాడి భైరవమూర్తి, పంచాయితీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఆమెకు హారతులు ఇచ్చి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శివగంగ దుర్గ విలేకరులతో మాట్లాడారు. విశాఖపట్నంలోని పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సెక్రటరీ వి.రామ స్వామి, స్థానిక ఎంపిడిఒ ఎం.అనుపమ, గాడిమొగ రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రోత్సాహంతో తాను అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనడానికి సుమారు రూ.2 లక్షలకుపైగా బ్యాంకు నుంచి రుణం తీసుకున్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ మోహన్ కృష్ణ, రమణమ్మ, వరలక్ష్మి, సుధారాణి, జ్యోతి సుధా, తదితరులు పాల్గొన్నారు.

రూ. 2 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం

శంకుస్థాపన చేస్తున్న నాగబాబు, గ్రామ పెద్దలు

ప్రజాశక్తి - తొండంగి

మండలంలో కొత్త పెరుమాళ్ళపురం గ్రామంలో అరబిందో సహకారంతో సుమారు రూ.2 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టదలసిన సిమెంట్ రోడ్ల నిర్మాణం పనులకు భూమి పూజ చేశారు. సోమవారం మండల వైసిపి నాయకుడు నాగం గంగబాబు, వైస్ ఎంపిపి, తొండంగి గ్రామ పెద్దలు, ప్రజల సమక్షంలో టెంకాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగం గంగబాబు మాట్లాడుతూ గ్రామంలో వాహనాల రద్దీ పెరగడం వలన ప్రస్తుతం ఉన్న రహదారులు శిథిలాస్థకు చేరాయన్నారు. మంత్రి దాడిశెట్టి రాజా దృష్టికి తీసుకెళ్లామని, అరబిందో ఫార్మా లిమిటెడ్ సానుకూలంగా స్పందించిందన్నారు. తమ ఫౌండేషన్ ద్వారా సిసి రోడ్లు నిర్మాణ పనులను చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూకరాజు, వైసిపి మండల కన్వీనర్ యాదాల చక్రధర్, అంబుజాలపు అప్పలరాజు, గంగిరి అడివయ్య, పి.లోవరాజు పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో న్యాయవాదులు నిరసన

ప్రజాశక్తి - ఏలేశ్వరం

నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

ప్రభుత్వం చిన్న, సన్నకారు రైతుల భూమి హక్కును హరిస్తూ తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు కోరుతూ న్యాయవాదులు ప్రత్తిపాడులో నిరసనకు దిగారు. ఇందులో భాగంగా కోర్టు నుంచి తహశీల్దార్‌కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టంశెట్టి పుల్లయ్య మాట్లాడుతూ ఈ చట్ట ప్రకారం రైతులు పొలాలపై హక్కు కోసం కోర్టులకు వెళ్లే అవకాశం ఉండదన్నారు. ప్రభుత్వ అదుపు ఆజ్ఞలతో పనిచేసే అధికారుల చేతుల్లోకి ప్రజల భూహక్కులు వెళ్ళిపోతాయన్నారు. భూమిపై లావాదేవీలు జాయింట్ కలెక్టర్ ఏర్పాటు చేసే క్రిమినల్ లోనే తెలుసుకోవాల్సి ఉంటుంది తప్ప కోర్టుకు వెళ్లే వీలు ఉండదన్నారు. ఈ చట్టం వినియోగించుకుని అధికార పార్టీ నాయకులు పెత్తందారులు చిన్న, సన్నకారు రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం అందకుండా చేస్తారన్నారు. ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌ను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బొంగులూరి మధుబాబు, లింగంపల్లి శివకుమార్, బుగతా శివ,ఆర్ వెంకట్రావు, రాజాల చిట్టిబాబు, బాధ జాన్‌బాబు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

గోదావరిలో గల్లంతైన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

లంకలోకి పశువులతో గోదావరి నది దాటుతుండగా ఒక వ్యక్తి గల్లంతయి మృతి చెందిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని పేరవరం గ్రామానికి చెందిన గద్దె నాగరాజు (54) తన గేదెలను ప్రతిరోజూ వెంటబెట్టుకుని గోదావరి నది దాటి పేరవరం లంకలోనికి వెళ్లి సాయంత్రం తిరిగి వస్తూ ఉంటాడు. ఆదివారం ఎప్పటిలాగే తన పశువులతో గోదావరి నది దాటుతుండగా ప్రమాదవశాస్తు మునిగి గల్లంతయ్యాడు. కుటుం బ సభ్యులు స్థానికులు గాలింపు చర్యలు చేపట్టగా నాగరాజు మృతదేహం లభ్యమయ్యింది. నాగరాజు అల్లుడు వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ తెలిపారు.

చోరీ కేసులో రిమాండ్

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరంలో కేబుల్ వైర్ చోరీ కేసులో పాత నేరస్థుడైన చాలా మహేష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామని ఎస్ఐ కె.రామారావు తెలిపారు. నిడదవోలు సిఐ కె.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ, సిబ్బందితో కలిసి ఉండ్రాజవరం ఆర్‌కె కాలనీలో అతనిని రెస్టు చేశామన్నారు. అతని నుంచి కాపర్ వైరు, రూ.5వేల నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారన్నారు. నిందితుని తణుకు సబ్ జైలుకు తరలించామన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ కె.రామారావు, సిబ్బంది, కొవ్వూరు డిఎస్‌పి వర్మ అభినందించారు.

ఇపిఎఫ్ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - కాకినాడ

ఇపిఎస్, పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు డిమాండ్ చేశారు. స్థానిక యుటిఎఫ్ హోంలో కె.రమణమూర్తి అధ్యక్షతన పెన్షనర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1982 డిసెంబర్ 17న సుప్రీంకోర్టు ఉద్యోగుల పెన్షన్‌పై చారిత్రాత్మక తీర్పు ఇచ్చిందని, అందుకే డిసెంబర్ 17న పెన్షనర్ డేగా జరుపుకుంటున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇపిఎస్ పెన్షనర్ల, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో పెన్షనర్ల సమస్యలు పట్టించుకోని పార్టీలను తిరస్కరించాలని పెన్షనర్లకు విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా 156 రకాల పరిశ్రమల్లో వివిధ రకాల బాధ్యతలు నిర్వహించి పదవి విరమణ చేసిన ఇపిఎస్ 95 పెన్షనర్లు 75 లక్షల మంది ఉన్నారన్నారు. వీరిలో 35 లక్షల మంది కనీస పెన్షన్ వెయ్యి రూపాయలు కూడా పొందలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకపక్క నిత్యవసర సరుకుల ఆకాశాన్ని అంటుతుంటే మరొక పక్క ఆర్థిక భారంతో అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తొలుత ఉభయ గోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్‌సి షేక్ సాబ్జి, డిఎస్.మకర చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉద్యమ సీనియర్ నాయకులు కర్రి నాగేశ్వరరావు దంపతులకు, రాందాసులకు పూలమాలతో సత్కరించి దుశ్శాలువా కప్పి గౌరవించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు కర్రి బాబురావు, సాహితీ సంస్థ రాష్ట్ర నాయకులు గదులు నాగేశ్వరావు, మోహన మురళి, జి. రామకృష్ణ, బి.సత్యనారాయణ, ఎం.రామకృష్ణ పాల్గొన్నారు.

ఎంఎల్‌సి సాబ్జి చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పిస్తున్న యూనియన్ నాయకులు

కిర్లంపూడిలో ఉచిత వైద్య శిబిరం

రోగులకు వైద్య సేవలందిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి - కిర్లంపూడి

కిర్లంపూడిలో సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. చిన్నలు, పెద్దలు శిబిరానికి వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. నడి వయస్కులు, పెద్దలకు ఫౌండేషన్ ద్వారా ఉచితంగా బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడానికి ఆహార నియామయాలు పాటించాలని, ప్రతిరోజూ వ్యాయామం, ప్రాణాయామం తప్పకుండా చేయాలని తెలిపారు. చెడు వ్యవసనాలకు దూరం ఉండాలని సూచించారు. వైద్యుల సలహాలు, సూచనల పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సానా సతీష్ బాబు ఫౌండేషన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు స్వాతి, ధరియా, భావనప్రియ మరియు ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

ధర్నా చేస్తున్న ఫీల్డ్ అసిసెంట్లు

ప్రజాశక్తి - కాకినాడ

ఉపాధి హామీ పథకంలోని ఫీల్డ్ అసిసెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.సత్తిరాజు డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో ఎపి గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు యూనియన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17 ఏళ్ల నుంచి గ్రామీణ ఉపాధి హామీ పథకంలో క్షేత్రస్థాయి ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్నా ఇప్పటికీ ఉద్యోగ భద్రత లేదని, నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్న సందర్భంగా కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ విధానం వచ్చాక పనిచేసే ప్రాంతాలలో సెల్ సిగ్నల్ లేకపోవడంతో చేసిన పని తాలూకా ఫోటోలు అప్లోడ్ కాకపోవడంతో పనిదినాలు తగ్గిపోతున్నాయని, దీంతో నెలవారి వేతనం ఎంత వస్తుందో చెప్పలేని పరిస్థితిలు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా నాయకులు మెడిశెట్టి వెంకటరమణ, సంఘ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు, కార్యదర్శి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు టి.చైతన్య పాల్గొన్నారు.

శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు దోహదం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

విద్యార్థుల ప్రదర్శనను తిలకిస్తున్న విద్యా శాఖ అధికారులు

విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుని శాస్త్రవేత్తలుగా తయారవ్వడానికి సైన్స్ ఎగ్జిబిషన్లు ఎంతగానో దోహదం చేస్తాయని ఉప విద్యాశాఖ అధికారి డేనియల్ రాజు, ఎంఇఒలు వై శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య అన్నారు. సామర్లకోట బచ్చు ఫౌండేషన్ హైస్కూల్లో సోమవారం నిర్వహించిన మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను ఆలోచించే విధానం వారిలో దాగివున్న సృజనాత్మక శక్తులు వెలికి తీయడానికి ఇటువంటి ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు చేస్తున్న ప్రయోగాలు సమాజానికి ఎంతగానో ఉపయోగపడతాయని, ప్రతి విద్యార్థి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని కోరారు. అనంతరం విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ వినీల్, బచ్చు ఫౌండేషన్ హైస్కూల్ హెచ్‌ఎం తోటకూర సాయిరామకృష్ణ, జిల్లా హెచ్‌ఎంల సంఘం అధ్యక్షులు ఎం.కూర్మారావు, హైస్కూల్ హెచ్‌ఎంలు యు. సత్యనారాయణ, టి.శ్యాంసుందర్‌పాల్గొన్నారు.

20న మెడికల్ రిప్స్ దేశవ్యాప్త సమ్మె

ప్రజాశక్తి - కాకినాడ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నట్లు ఎపి మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ కాకినాడ బ్రాంచ్ నేతలు తెలిపారు. సోమవారం ఇంద్రపాలెం వంతెన అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్, యూనిట్ కార్యదర్శి ఎఆర్‌సి.వర్మ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్ష మంది పైగా మెడికల్ రిప్రజెంటేటివ్స్‌గా జీవనం సాగిస్తున్నా మన్నారు. సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయీస్ యాక్ట్ 1976 ను పటిష్టంగా అమలు చేయాలన్నారు. మెడికల్ రిప్స్‌ను హైలీ స్కిల్డ్ ఎంప్లాయిస్‌గా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ప్రభుత్వ వైద్య రంగానికి కేంద్ర బడ్జెట్‌లో నిధులు పెంచాలని, అత్యవసర మందులు, వైద్య పరికరాలపై జిఎస్‌టి. పూర్తిగా రద్దు చేయాలని, ప్రభుత్వ మందుల కంపెనీలను పునరుద్ధరించాలన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె. సత్తిరాజు మాట్లాడుతూ మెడికల్ రిప్స్ సమస్యల గురించే కాకుండా ప్రజలందరి శ్రేయస్సు కోసం ఈనెల 20న చేపట్టిన సమ్మెకు సకల రంగాల కార్మికులు సంఘీభావం తెలపాలని సిఐటియు కోరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం.ఎ.స్వామి, సత్య శ్రీనివాస్, షంషుద్దీన్, నరేష్, అప్పారావు, శ్రీనివాస్, కిశోర్, సిఐటియు నాయకులు మేడిశెట్టి వెంకట రమణ, పలివెల వీరబాబు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కొవ్వూరు 1వ అ॥ జూ॥ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 83/2022

వాది: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ బ్రాంచ్, కొవ్వూరు

ప్రతివాద్లు:
Kantamaneni Mounika and Others

To:
1. Kantamaneni Mounika, D/o. Sudhakar Babu, Door No. 15-7-2, Bapuji Nagar, Kovvur.

పై నెంబరు దావాను వాది మీ వగైరాలపై దావా బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేసి సదరు పై నెంబరు దావాలో దావా సమనులు మీకు కోర్టు ద్వారా మరియు రిజిష్టర్డ్ పోస్టు ద్వారా ఎన్నిసార్లు పంపిననూ మీకు అమలు కానందున పేపరులో ప్రచురణ చేయవలసినదిగా ఆర్డరు వేసివున్నారు. కావున పై నెంబరు దావాలో మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల **మీరు ది. 21-12-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియపరచుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించడమగునని ఇందు మూలంగా మీకు తెలియపర్చడమయినది.

MADDIPATI SRINIVAS, Advocate
Kovvur, Cell: 93466 50165

బకాయి జీతాలు వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రత్తిపాడు మండల పరిధిలో పని చేస్తున్న గ్రామ పంచా యతీ పారిశుధ్య కార్మికు లకు ప్రభుత్వం బకాయి పడ్డ జీతాలను వెంటనే చెల్లించాలని సిఐటి యు మండల కార్యదర్శి రొంగల ఈశ్వరరావు డిమాండ్ చేశారు. పారి శుధ్య కార్మికులు సోమ వారం ఎంపిడిఒ కార్యా లయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పారిశుధ్య కార్మి కులకు ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు జీతాలు ప్రభుత్వం బకాయి ఉందన్నారు. తమ ప్రాణాల సైతం లెక్కచేయకుండా అనేక సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికులు జీతాలు లేకుండా ఎలా బ్రతుకుతారని ప్రశ్నించారు. కనీస వేతన చట్టం కింద పంచాయతీ కార్మికులకు రూ.26 వేల జీతం, పని భద్రత, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపిడిఒకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షుడు పి.రమణ, చిన్నారావు, దొంగబాబు, బ్రహ్మానందం, ఏసుబాబు, లోవరాజు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి - గండేపల్లి

మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు సుమారు 100 కుటుంబాలతో టిడిపిలో చేరారు నీలకుండీల పేట చెందిన వల్లభ శెట్టి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వారు వైసిపికి రాజీనామా చేసి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ సమక్షంలో టిడిపిలో చేరారు. వీరికి ఆయనకండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లా డుతూ వైసిపి పని అయిపోయిందని, ఒక్కసారి జగన్ మొహం చూస్తే అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలో వ్యతిరేక పవనాలు వీస్తుంటే ఎంఎల్ఎలపై వేటు వేయడం గులిగింతపూస సామెత గుర్తుకు వస్తుందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో టిడిపి, జనసేన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడబోతుందని, ప్రజా పాలన, అభివృద్ధి సంక్షేమ సమపాళ్లలో అందించే ప్రభుత్వం రాబోతుందని తెలిపారు. దీనికి ప్రతి ఒక్కరూ చంద్రబాబు సిఎం కావడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విఎస్.అప్పలరాజు, పి.మోహన రావు, ఎం.భద్రం, ఎ.భాస్కరరావు, బి.రామకృష్ణ, తెలగరెడ్డి వీర భద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పిఠాపురం ఇన్‌ఛార్జ్‌గా గీత

ప్రజాశక్తి - పిఠాపురం

అధికార పార్టీ వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా వంగా గీత నియమితులు అవుతున్నట్లు ప్రచారం జోరుగా సాగుతోంది. పార్టీ కష్ట కాలంలో ముందుండి నడిపిన ప్రస్తుత ఎంఎల్ఎ పెండెం దొరబాబుకు పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఏదేమైనా మేము మీ వెంటే ఉంటామంటూ ఇప్పటికే తమ మద్దతును తెలిపారు. సౌమ్యుడు అన్ని వర్గాల ప్రజల మన్నలను పొందిన దొరబాబును కాదని నియోజవర్గ ఇన్‌ఛార్జ్‌గా ఎవరినైనా నియమిస్తే మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామంటున్నారు. వంగా గీత నియోజవర్గ ప్రజలకు సుపరిచితురాలు. గతంలో పిఠాపురం నియోజకవర్గం నుంచి ప్రజారాజ్యం పార్టీ నుంచి ఎంఎల్ఎ అభ్యర్థిగా గెలుపొందారు.

In the Court of the Senior Civil Judge, Pithapuram
I.P. 8/2023

Between:
Ganta Venkata Ramana ...*Petitioner*
AND
Surisetti Pravan Kumar & Others
...*Respondents*

Respondent Address:

R-16: Merukuri Lingam, S/o. Trinadh, aged 54 years, D.No. 1-48-24, Markondaraju peta, Tuni.

R-17: Tadi Manga, W/o. Srinivasa Rao, aged 48 years, Finance Business, D.No. 2-61-49, Kantipati vari Garuku, Tuni.

R-20: Veera Naidu, S/o. Ramarao, aged 58 years, Pan Shop, D.No. 1-49-52, Opp. RTC Complex, Yalamanchili.

R-21: Yagi Nani, S/o. Manga Rao, aged 38 years, Finance Business, D.No. 1-68-42, Sivalayam Street, Tuni.

R-22: Papakayala Sri Ramya, W/o. Naveen, aged 23 years, House wife, D>No. 2-64-45, Lingala Colony, Payakarao peta, Anakapalli.

R-25: Papakayala Chakravarthi, S/o. Mohan, aged 35 years, D.No. 1-72-48, Finance Business, Tuni.

పై నెంబరులో గల పిటీషన్‌లో R16, R17, R20, R21, R22, R25 వరకు రెస్పాండెంట్‌కు నోటీసులు పోస్టు ద్వారా ఎన్ని పర్యాయములు పంపినను ఉద్దేశపూర్వకంగా తీసుకొనకుండా నిరాకరించుచున్నారు. కావున కోర్టు వారి అనుమతితో ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా సదరు 16, 17, 20, 21, 22, 25 రెస్పాండెంట్లు **ది. 21-12-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 నిమిషములకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల 16, 17, 20, 21, 22, 25 రెస్పాండెంట్లు పరోక్షమున ఈ పిటీషను తీర్మానించబడును.

M.A.L.SARASWATHI
Advocate, Peddauram
CEll: 9989614488

యానాం వార్తలు

ఘనంగా షష్ఠి వేడుకలు..

ప్రత్యేక పూజలు చేస్తున్న ఎంఎల్ఎ అశోక్

ప్రజాశక్తి - యానాం

యానాంలో సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యానంలో కొలువైన సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి తెల్లవారుజామున నాలుగు గంటలకు సహస్రనామార్చన అనంతరం భక్తులకు దివ్యదర్శనం, తీర్థ మహోత్సవం జరిగింది. తెల్లవారుజాము నుంచి భక్తులు ఆలయం వెలుపల బారులు తీరారు. కనకాలపేట, గణపతి నగర్‌లో వేంచేసియున్న వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస అశోక్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్త కవల గణపతి రావు ఆయనను ఘనంగా సత్కరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కవల కోటేశ్వరరావు, కవల తిరుమల నాయుడు, కోన వెంకన్న, కోరుకొండ గంగరాజు, కొప్పిశెట్టి వెంకన్న, బంధన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రక్షా హరికృష్ణకి ఘన నివాళి

నివాళులర్పిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - యానాం

యానాం మాజీ ఎంఎల్ఎ రక్షా హరికృష్ణ వర్ధంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఫెర్రీ రోడ్‌లో ఉన్న ఆయన విగ్రహానికి ఇన్‌ఛార్జ్ ఆర్ఎఒ, టౌన్ ప్లానింగ్ అధికారి నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రక్షా ఆంజనేయులు, రక్షా శ్రీకాంత్, చెక్కల అరుణ్ కుమార్, కొల్లు ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ దరఖాస్తుల గడువు పెంపు

ప్రజాశక్తి - యానాం

యానాంలో చదువుతున్న ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థినీ, విద్యార్థులకు 2023-24కి సంబంధించి ఫ్రెష్, రెన్యూయల్ స్కాలర్‌షిప్ పొందడానికి ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 31వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు ఆది ద్రావిడ అండ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ అధికారి రేకాడి కృష్ణమూర్తి సోమవారం ఓ ప్రకటలో తెలిపారు. పిఎఫ్ఎంఎస్ ద్వారా స్కాలర్‌షిప్ అమౌంట్ ట్రాన్స్‌ఫర్ చేయడానికి విద్యార్థులు తమ బ్యాంక్ అకౌంట్‌కు సంబంధించిన బ్యాంకులో ఆధార్, ఎన్‌పిసిఐను ఇకెవైసి చేయించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విద్యుత్‌ను వృథాగా వినియోగించొద్దు

ప్రజాశక్తి - శంఖవరం

. విద్యుత్ చాలా విలువైనదని వృథా చేయకుండా పొదుపు పాటించాలని శంఖవరం మండలం విద్యుత్ శాఖాధికారి కుమార్ తెలిపారు. సోమవారం జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా శంఖవరం ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. డిసెంబర్ 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఈ వారోత్సవాలు జరుగుతున్నాయని, వినియోగదారులంతా విద్యుత్తును పొదుపుగా వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణవేణి ,విద్యుత్ శాఖ సిబ్బంది సత్యనారాయణ, గోపాలరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు పాలు, బిస్కెట్లు పంపిణీ

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి ఉత్సవాలు మండలంలోని పెదబ్రహ్మదేవం శారదా రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా సమితి ఆధ్వర్యంలో చంటి పిల్లలకు, వృద్ధులకు పాలు, బిస్కట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమితి ఆధ్వర్యంలో గత 35 సంవత్సరాలుగా పాలు, బిస్కట్లు పంపిణీ కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు తోటకూర గంగాధర్, కార్యదర్శి వింజమూరి విశ్వనాథ్, సభ్యులు, టి.వి.వి. సత్యనారాయణ, ఆచంట సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, టి.సాయివంశీ, నువ్వుల వెంకటరాజు, టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్

అన్నదానం చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

పేదల ఆకలిని తీర్చడానికే టిడిపి ప్రభుత్వం అన్నా క్యాంటెన్లను ఏర్పాటు చేసిందని టిడిపి మండల అధ్యక్షుడు మారిశెట్టి భద్రం అన్నారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో ప్రతీ సోమవారం స్థానిక ఎన్‌టిఆర్ స్మారక మందిరం వద్ద అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. కంది తాతాజీ, కొత్తూరు బంకు యజమాని శ్రీనివాస్ ఆర్థిక సాయంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా క్యాంటీన్ ద్వారా పేదలకు భోజనం అందించాలని లక్ష్యంతో చంద్రబాబు గత ప్రభుత్వంలో రూ. ఐదు కే భోజనం ఏర్పాటు చేశరని గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదవాడి నోటికాడ భోజనాన్ని రద్దు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వి ఎస్.అప్పలరాజు, కొత్త కొండబాబు, జీను మణిబాబు, చింతల ఈశ్వరుడు, నండ్ల చిరంజీవి, బద్ది సురేష్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ రాజమహేంద్రవరం ఏడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. 185/2023
O.S. 516/2018

బిట్వీన్:
మంగా సుబ్బారావు -పిటీషనరు
మరియు
చిలకపూడి వెంకట సత్య విశ్వేశ్వరరావు మరియు ఇతరులు -రెస్పాండెట్లు

మూడవ రెస్పాండెంటు:
గుజ్జాట దుర్గాదేవి, W/o. ఏసుబాబు, హిందువు, వయస్సు 40 సం॥లు, డో.నెం. 1-86, పైకొట్టూరు గ్రామం, రామేశ్వరం, పెదపూడి మండలం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు పిటీషను గ్రంధములో మూడవ రెస్పాండెంటు అయిన మీకు నోటీసులు కోర్టు ద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా పంపించినను నోటీసు తీసుకొనక మీరు కాలయాపన చేయుచున్నారు. కావున ది. 22-12-2023వ తేదీన మీ హాజరు నిమిత్తం పై కోర్టు నందు వాయిదా అయివున్నది. కావున **ది. 22-12-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు పై కోర్టు నందు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

పి.వి.రాఘవరావు
పి.డి.దివాకర్
రాజమండ్రి
17-12-2023 అడ్వకేట్స్, రాజమండ్రి

పులిహోర, మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్‌విఎస్ అప్పలరాజు తనయుడు ఎస్‌వి సుధీర్ బాబు జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత అప్పలరాజు తన కుమారుడు విగ్రహానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. అనంతరం షష్ఠి సందర్భంగా గోకవరం రోడ్డులో బక్తులకు పులిహోర, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములకొండ జోగారావు మాట్లాడుతూ ఎస్‌విఎస్ తనయుడు చిన్న వయసులోనే దూరం కావడంతో ఆయన జయంతి రోజున ప్రతి సంవత్సరం సుబ్రమణ్య షష్ఠి రోజున పురస్కరించుకుని ప్రసాదాలు, మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆయన మిత్ర బృందం క్రీడా పోటీలు, సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వై.కొండబాబు యాదవ్, బి.సురేష్, ఎస్.చంద్రశేఖర్, కె.నాగ పండు, ఎస్.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బాడీ బిల్డింగ్‌లో బంగారు పతకం

పతకాలను అందుకుంటున్న ప్రశాంత్

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక కొత్తపేటలోని శ్రీ హనుమాన్ వ్యాయామ కళాశాలకు చెందిన తనుబుడ్డి ప్రశాంత్ బాడీ బిల్డింగ్ పోటీలలో బంగారు పతకంతోపాటు పలు పతకాలు సాధించాడని వ్యాయామ కళాశాల నిర్వాహకులు కొల్లి రాజు తెలిపారు. ఈ నెల 16న రాజమహేంద్రవరం నన్నయ్య యూనివర్సిటీలో నిర్వహించిన 75 కేజీల విభాగం బాడీ బిల్డింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించాడన్నారు. అలాగే 17న అనకాపల్లిలో జరిగిన పోటీల్లో 4వ స్థానం, భీమవరంలో జరిగిన పోటీల్లో ద్వితీయ స్థానం సాధించాడన్నారు. ఈ విజయం సాధించిన ప్రశాంత్‌ను మన పెద్దాపురం ఫేస్‌బుక్ సభ్యులు పెద్దిరెడ్డి నరేష్, ప్రశాంత్, లక్ష్మణ్, దివాకర్ తదితరులు అభినందించారు.

పేరు మార్పు

అమలాపురం పట్టణం, గొల్లగూడెం ప్రాంతానికి చెందిన **షేక్ సమీనా కౌసర్,** తండ్రి: ఖాజా అను నేను తెలియజేయునది ఏమనగా, ఇంతవరకు నా పేరును **షేక్ షామీనా కౌసర్,** తండ్రి: ఖాజా గా పిలవబడగా, ఇకపై నా పేరు **షేక్ సమీనా కౌసర్** గా మార్పు చేయడమైనది. కాబట్టి యావన్మంది గమనించవలసిందిగా కోరుచున్నాను.

షేక్ సమీనా కౌసర్
తండ్రి: ఖాజా
డోర్ నెం. 5-7-49, గొల్లగూడెం
మారుతి నగర్, అమలాపురం
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9701153060

ప్రకటన



కీ॥శే॥ కొల్లి రామాయమ్మ (లేటు)

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం మండలం, అన్నంపల్లి పంచాయతి, చింతపల్లి లంక గ్రామ కాపురస్తురాలు కొల్లి రామాయమ్మ, భర్త: నారాయణమూర్తి (లేటు) వారి కోడలు కొల్లి లక్ష్మి, భర్త: వెంకటేశ్వరరావు (లేటు) వ్రాయించి ఇచ్చిన ప్రకటన.

నా అత్తమ్మ కొల్లి రామాయమ్మ చింతపల్లి లంక గ్రామంలో మా ఇంటి వద్ద ది. 11-5-2002 సం॥లో మరణించారు. వీరి మరణం నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: **కొల్లి లక్ష్మి**
భర్త: నారాయణమూర్తి (లేటు), డోర్ నెం. 4-157, చింతపల్లి లంక, అన్నంపల్లి, ముమ్మిడివరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, సెల్: 95025 12888

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

CanFinHomes Ltd
(Sponsor: CANARA BANK)
HOME LOANS ◆ DEPOSITS
Translating Dreams into Reality

(CIN : L85110KA1987PLC008699)
డి.నెం.11-14-1, ఫస్ట్ ఫ్లోర్, ఎమ్.యు.టవర్స్, బాలత్రిపుర సుందరి గుడి రోడ్, కాకినాడ, ఆంధ్రప్రదేశ్-533001,
ఫోన్: 0884-2377898, 7625079148, ఇ-మెయిల్: kakinada@canfinhomes.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు (నెం.54 ఆఫ్ 2002)

దిగువ వారికి,

1. **శ్రీ పొన్నమండ రామ కృష్ణ (దరఖాస్తుదారు),** డి.నెం.70-7-3/జి, గ్రౌండ్ ఫ్లోర్, సిద్ధార్థ నగర్, రమణయ్యపేట గ్రామం, కాకినాడ రూరల్, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533005.
2. **శ్రీమతి పొన్నమండ అనిత లక్ష్మి (సహ-ఋణగ్రహీత),** డి.నెం.70-7-3/జి, గ్రౌండ్ ఫ్లోర్, సిద్ధార్థ నగర్, రమణయ్యపేట గ్రామం, కాకినాడ రూరల్, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533005.
3. **శ్రీ నందికొల్ల శ్యామ రాజు (హామీదారు),** డి.నెం.70-19-106/13, జయప్రకాష్ నగర్, గోదారిగుంట, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533003.

మీలో నెం.1 & 2 వారు ఈ దిగువ ఉదహరించిన ఆస్తులను తనఖా ఉంచి మా **కాకినాడ బ్రాంచి** నుండి హౌసింగ్ లోన్ సౌకర్యాన్ని పొందియున్నారు. సదరు ఋణఖాతాలో **తేది. 01.12.2023 నాటికి రూ. 20,50,465/- (అక్షరాల ఇరవై లక్షల యాభై వేల నాలుగు వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే)** + వడ్డీతో మరియు సదరు బకాయి మొత్తంపై అంగీకరించిన కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ + ఇతర ఖర్చులు మరియు బ్యాంకు ఛార్జీలకు మీరు **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** కు బకాయి ఉన్నారు.

తనఖా ఆస్తి వివరములు

ప్రస్తుతం కాకినాడ జిల్లా, మునుపటి తూర్పు గోదావరి జిల్లా, సర్పవరం సబ్-రిజిస్ట్రీ, కాకినాడ రూరల్, రమణయ్యపేట గ్రామం & గ్రామ పంచాయితీ, సిద్ధార్థ నగర్, ఆర్ఎస్ నెం. 127/2, ఎల్‌పి నెం.230/62లో మొత్తం 122.41 చ॥గ॥లు లేదా 102.35 చ॥మీ॥లు స్థలం నందు 26.51 చ॥గ॥లు లేదా 22.16 చ॥మీ॥లు అవిభాజ్యమైన మరియు అనిర్దేశ్యపు వాటా కలిగి, బిల్టప్ ఏరియా 580 చ॥అ॥లు నందు అన్ని ఈజుమెంటరీ హక్కులతో సహా ఉన్న గ్రౌండ్ ఫ్లోర్, డి.నెం.70-7-3/జితో ఉన్న రెసిడెన్సియల్ ఫ్లాట్ యావత్తు ఆస్తి హద్దులు: **స్థలం హద్దులు : తూర్పు** : వితనాల విజయ కుమారి గారికి చెందిన ఆస్తి, **దక్షిణం** : 50 అడుగుల వెడల్పు గల రోడ్, **పడమర** : శ్రీ కె. మురళి మనోహర్ మరియు కె. రామ మూర్తి గార్లకు చెందిన ఆస్తి, **ఉత్తరం** : ఇతరుల స్థలం.

రెసిడెన్సియల్ గ్రౌండ్ ఫ్లోర్ నకు హద్దులు : తూర్పు : మెట్లు & గ్రౌండ్ పార్కింగ్, **దక్షిణం** : బహిరంగ స్థలం, **పడమర** : బహిరంగ స్థలం, **ఉత్తరం** : బహిరంగ స్థలం.

సర్ఫేసి చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా నెం. 1 & 2 లకు పంపబడినది, సదరు నోటీసు మీచే స్వీకరింపబడక మాకు తిరిగి వచ్చినది. కావున సదరు పై చట్టం నందు నిబంధనల ప్రకారం ఈ చెప్పబడిన రుణగ్రహీత(లు) యొక్క చివరగా తెలిసిన చిరునామాల ఆవరణలకు ఈ నోటీసులు అతికించుటకు ఈ దిగువ సంతకందారునిచే తగు ఆదేశములు జారీ చేయటమైనది. అందువలన ఈ పత్రికా ప్రచురణ చేయవలసి వచ్చినది. రుణము మంజూరు చేయు నియమములు మరియు నిబంధనలు పాటించుటలో మీరు విఫలమైనందున మీ రుణఖాతా **తేది. 29-11-2023 నాడు నిరర్ధక ఆస్తిగా** ఎన్.హెచ్.బి వారి మార్గనిర్ధేశ్యముల ప్రకారం వర్గీకరించబడినది. కావున పైన చెప్పిన బకాయి మొత్తములను మరియు **తేది. 01.12.2023** నాటి నుండి వడ్డీతో కలిపి, ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలో తిరిగి చెల్లింపు చేయవలసినదిగా మిమ్ములను కోరడమైనది. అట్లు మీరు విఫలమైన ఎడల, ఈ దిగువ సంతకందారునిచే సర్ఫేసి చట్టం క్రింద పైన చెప్పిన హామీ ఆస్తి పై తగు చర్యలు తీసికొనుట ఆవశ్యకమగును. తదుపరి పై సదరు చట్టం యొక్క సెక్షన్ 13 నందలి సబ్-సెక్షను (8) తో గల ప్రొవిజన్స్ ప్రకారం ఋణగ్రహీత(లు) హామీదారులు తమ సెక్యూర్డ్ ఎసెట్స్ విమోచన కొరకు లభించు కాలపరిమితిని పరిశీలించవలసినదిగా కోరడమైనది.

తేది : 18.12.2023
ప్రదేశం : కాకినాడ

సం/- అధీకృత అధికారి
కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

మహారాజశ్రీ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మరియు 2వ అదనపు జుడీషియల్ 1వ క్లాసు మేజిస్ట్రేట్, కొవ్వూరు వారి కోర్టులో
O.S. No. 60/2023

1. శ్రీ కారుపాటి సాయి ధనకుమార్ -వాది

Vs

1. శ్రీమతి కొప్పుల శ్రావని -ప్రతివాది

వాది పై నంబరు దావా ప్రతివాదిపై దావా షెడ్యూలు దాఖలా ఆస్తి స్వాధీనం కొరకు ప్రతివాదిపై దాఖలు చేయటమైనది. ప్రతివాదికి పై నెంబరు దావాలో ఎన్ని పర్యాయములు కోర్టు వారి ద్వారా మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా నోటీసులు పంపుతున్నప్పటికీ అందలి విషయములు తెలుసుకుని ఏదో కారణం చెప్పి కావాలని నోటీసులు తీసుకొనకుండా బుద్ధిపూర్వకముగా కాలయాపన చేయుచున్నారు. కనుక శ్రీ కోర్టు వారు ప్రతివాదిపై అమలు జరగవలసిన నోటీసులు పేపర్ ప్రకటన ద్వారా తెలియచేయుటకు వాదికి అనుమతి జారీ చేసినారు. కనుక ప్రతివాది పై నంబరు O.S. No. 60/2023 దావాలో వ్యక్తిగతంగా గాని, న్యాయవాది ద్వారా గాని **ది. 24-01-2024వ సంవత్సరం తేదీన ఉదయం 10.30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట హాజరై అభ్యంతరములు ఏమైనా వున్న యెడల తెలియచేయవలెనని, లేని ఎడల ప్రతివాదిపై పరోక్షముగా తదుపరి చర్యలు శ్రీ కోర్టు వారు జరిపించవలసి ఉండునని ఇందుమూలముగా ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయడమైనది.

దావా షెడ్యూలు ఆస్తి

పశ్చిమగోదావరి జిల్లా, కొవ్వూరు మండలం, శ్రీ కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో చేరిన ఇసుకపట్ల పంగిడి పంచాయితీ ఏరియాలోని ఇసుకపట్ల పంగిడి గ్రామం తాలూకా జిరాయితీ మెరక రివిజన్ సర్వే నెం. 146/2డి రు య. 2-13ట్లు భూమిలో తూర్పు వైపు య. 1-20ట్లు భూమిలో తూర్పు వైపు య. 1-00 ట్లు భూమికి డివిజన్ ప్రకారం రివిజన్ సర్వే నెం. 146/2డి2 రు దాఖలా య. 1-00 ట్లు లేక చ॥గ॥ 4840లు భూమికి హద్దులు.

తూర్పు: తుమ్మల సురేష్‌రెడ్డి గారి భూమి.
దక్షిణం: వీరమళ్ళ వెంకట్రావు, కోమటి కృష్ణ గార్ల భూమి.
పడమర: పరిమి హరిచరణ్ గారి భూమి.
ఉత్తరం: తోట కన్నారావు గారి భూమి.

By Order dt. 15-12-2023

నిమ్మగడ్డ పుల్లారావు, న్యాయవాది
కొవ్వూరు, సెల్: 79979 45148